జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





సోమవారం, మార్చి 16, 2026 పేజీలు: 7

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం

# ప్రతి ఒక్కరి బాధ్యత

- ఆసుపత్రిలో స్వయంగా శుభ్రత కార్యక్రమంలో మంత్రి శ్రీహరి
-జడ్చర్ల ఏరియా ఆసుపత్రి పరిశీలన
-బోయిన్‌పల్లిలో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం, పశువులకు ఉచిత టీకాలు



**మహబూబ్‌నగర్, మార్చి 15**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు--యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై మంత్రి -మిగతా 2లో..



## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

### క్వింటాల్‌కు రూ.5,875తో శనగల కొనుగోలు
### దళారుల్లేకుండా రైతుల నుంచే నేరుగా కొనుగోలు

**చిన్నంబావి,మార్చి 15**
**(ప్రజాజ్యోతి)**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన -మిగతా 2లో..



**మహబూబ్‌నగర్, మార్చి 15 :**

రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు.

**మూడు విడతలు.. రూ.9,000కోట్లు**

రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోటు



## 22 నుంచి యాసంగి
# రైతు భరోసా





# కొండెక్కిన చికెన్ ధర..

## మటన్‌తో పోటీ పడుతున్న చికెన్

**మహబూబ్‌నగర్, మార్చి, 15 (ప్రజా జ్యోతి)**

వేసవికాలం ప్రారంభంతో పాటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో కోడి కూర ధరలు అమాంతం పెరిగాయి. ఆదివారం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ.300కు చేరుకోవడంతో మాంసాహార ప్రియులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రూ.200 నుంచి రూ.240 మధ్య లభించే చికెన్ ధర ఒక్కసారిగా పెరగడం వినియోగదారులపై భారంగా మారింది. పెళ్లిళ్లు, శుభకార్యాలు అధికంగా ఉండటం, అలాగే ఆదివారం రోజున మాంసాహారం తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి నెల ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల పరిస్థితి ఎలా ఉందనే అంశాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి ఆసుపత్రి ఫ్లోర్‌ను స్వయంగా శుభ్రపరిచారు. ఆసుపత్రి భవనం, పరిసరాలు ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని పేద మరియు అణగారిన వర్గాలకు చేరేలా చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రోడ్డు భద్రత, మహిళా--శిశు సంక్షేమం, యువజనాభివృద్ధి, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ వంటి పది ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు కేటాయించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో మహిళల పేరుపై 3,600 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు బీమా సౌకర్యం కల్పించామని, సభ్యురాలు మరణిస్తే ఆమె తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెందినవారు కావడంతో జిల్లాభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నారని అభినందించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రి గతంలో లోతట్టు ప్రాంతంలో నిర్మించడంతో యాక్సెస్ రోడ్డు, డ్రైనేజ్ సమస్యలు ఏర్పడ్డాయని మంత్రి పేర్కొన్నారు. త్వరలో ఆసుపత్రికి సరైన యాక్సెస్ రోడ్డు ఏర్పాటు చేసి, సమీపంలోని డ్రైనేజ్ కాలువను పునర్నిర్మించి వర్షపు నీరు ఆసుపత్రిలోకి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆసుపత్రిని సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. గత నెలలో ఆసుపత్రిలో మొత్తం 79 ప్రసవాలు జరిగాయని, అందులో 57 సాధారణ ప్రసవాలు, 22 సిజేరియన్ ప్రసవాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, మందుల నిల్వలపై కూడా కలెక్టర్ సమీక్షించారు.

బోయిన్‌పల్లిలో పర్యటన

ఆసుపత్రి కార్యక్రమం అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేశారు. జిల్లాలో పశువులకు 1.41 లక్షల ఉచిత టీకాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా రూ.3.05 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ ఉపకేంద్రం ద్వారా చుట్టుపక్కల ఆరు గ్రామాల రైతులకు వ్యవసాయ మోటార్లకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు.

గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే జెడ్పీ హైస్కూల్‌కు కంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి కృష్ణ, ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ అర్షదుల్లా, తహసీల్దార్, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జ్ఞాన సముపార్జన కోసమే భీమ్ దీక్షలు....

## కౌన్సిలర్ మబ్బు రామరాజు

## బహుజన జాతి ఆత్మగౌరవం బావుటా ఎగుర వేయాలి...

## సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్



కల్వకుర్తి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)

జ్ఞాన సముపార్జన లక్ష్యంగా చేపడతారని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ మబ్బు రామరాజు పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి లో జరిగే స్వేరో భీమ్ దీక్ష ప్రారంభోత్సవానికి కల్వకుర్తి నుండి స్వేరొ నాయకులు తరలి వెళ్లారు. కౌన్సిలర్ రామరాజు పేరు నాయకులకు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ తో కలిసి రామరాజు మాట్లాడుతూ బహుజన జాతి బిడ్డలు ఆత్మ గౌరవ బావుటా ఎగరవేయాలని అన్నారు. అక్షరమే ఆయుధంగా ఆకాశమే హద్దుగా వేరోలు తీసుకు వెళ్లాలని వారు సూచించారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యానికి దూరంగా ఉన్న బహుజన జాతి బిడ్డలకోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం బుక్ చేస్తున్నారని మబ్బు రామరాజు అన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు భీమ్ దీక్ష...దుబ్బ నాగేష్

మార్చ్ 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు స్వేరో లు జెండా భీమ్ దీక్షా కార్యక్రమం నిర్వహిస్తారని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మహనీయుల ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో జీరో నాయకుడు బాల జంగయ్య, హనుమకొండ వెంకటయ్య, ముక్తాల బాలయ్య, దార పాండు, పవన్,, రాకేష్, శ్రీశైలం, తేజ నవీన్ బాణావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన శనగ పంటను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) క్వింటాల్‌కు రూ.5,875 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శనగలో తేమ శాతం 14 శాతం లోపు ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులు దళారులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి పంటను తీసుకువచ్చి విక్రయించాలని మంత్రి సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు



ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్‌ఫెడ్ సిబ్బంది, సీఈఓ నాగరాజు గ్రామ సర్పంచ్ వడ్డెమాను బిచ్చన్న బీచుపల్లి యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికెన్ ధర

చికెన్‌కు భారీగా డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడం వల్ల ధరలు పెరిగాయని వారు పేర్కొంటున్నారు.

ఇటీవల వరకు మటన్ ధరలే ఎక్కువగా ఉండగా, ఇప్పుడు చికెన్ ధరలు కూడా మటన్‌తో పోటీ పడుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. ధరలు మరింత పెరిగే అవకాశముందని కొంతమంది వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

చికెన్ ధరలు పెరగడంతో సాధారణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ధరలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గ్రామాలకు చేరువలో న్యాయ సేవలు... మొబైల్ లోక్ అదాలత్ వాన్లు

## - తెలంగాణలో న్యాయ అవగాహన విస్తరణకు కొత్త వాహనాలు

## -- మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా సేవలు

మహబూబ్‌నగర్, మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ రెండు మొబైల్ లోక్ అదాలత్ వాన్లు / మల్టీ యుటిలిటీ వాహనాలను కొనుగోలు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం, బాధితులకు ఉచిత న్యాయ సలహాలు అందించడం లక్ష్యంగా ఈ వాహనాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రేమలత తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని 34 జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలకు కేవలం నాలుగు మొబైల్ వాన్లు మాత్రమే ఉన్నాయి. ఈ వాహనాలను ప్రతి నెల రొటేషన్ పద్ధతిలో జిల్లాలకు పంపి లీగల్ లిటరసీ క్యాంపులు, న్యాయ సేవల ప్రచార కార్యక్రమాలు, జైలు సందర్శనలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకాల మేరకు కొనుగోలు చేసిన ఈ రెండు వాహనాలు ఫోర్స్ ట్రావెలర్ (మోడల్ 4020 డబ్లుబీ - బీ ఎస్ ఎ×) మోడల్‌కు చెందినవి. ఈ మొబైల్ లోక్ అదాలత్ వాన్‌లో లోక్ అదాలత్ నిర్వహణకు ప్రత్యేక కేబిన్‌తో పాటు కంప్యూటర్, ఎల్‌ఈడి టీవీ, వెబ్ కెమెరా, హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్ప్లిట్ ఏసీ, మైక్ సిస్టమ్, సీసీటీవీ, యూపీఎస్ మరియు జనరేటర్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

రెండవ కేబిన్‌లో న్యాయమూర్తులు, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు మరియు సిబ్బంది గ్రామాలకు వెళ్లి లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

ఈ మొబైల్ వాన్ల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు, లీగల్ అవేర్‌నెస్ క్యాంపులు, బాధితులకు న్యాయ హక్కులపై మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, న్యాయ అంశాలపై షార్ట్ ఫిల్మ్స్ ప్రదర్శన వంటి సేవలు అందించనున్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా న్యాయ సలహాలు ఇవ్వడం, మొబైల్ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను త్వరగా పరిష్కరించడం వంటి సౌకర్యాలు కూడా ఉంటాయి.

ఈ వాహనాలను మార్చి 14న హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ--హైటెక్స్ సమీపంలోని నోవోటెల్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మరియు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ కె. లక్ష్మణ్ తదితర న్యాయమూర్తులు, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి పంచాక్షరి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి నెల రొటేషన్ పద్ధతిలో ఈ మొబైల్ లోక్ అదాలత్ వాన్లు మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా వచ్చి సేవలు అందిస్తాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత సూచించారు. న్యాయ సలహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదించవచ్చని తెలిపారు.



# పారిశుధ్య కార్మికులకు సన్మానం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)**

ఈరోజు తోళ్ళగుట్ట తాండ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 ఖుఎం యాక్షన్ ప్లానలో భాగంగా తోళ్ళగుట్ట తండా గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించే మల్టీపర్పస్ వర్కర్లని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ రామదాసు నాయక్ గారు మరియు పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య సార్ గారు మరియు గ్రామపంచాయతీ ఉపసర్పంచి వార్డ్ మెంబర్లు అందరు కూడా గ్రామ పెద్దల సమక్షంలో మల్టీపర్పస్ వర్కర్లని సన్మానిస్తూ గ్రామపంచాయతీలో వాళ్ల యొక్క ప్రధాన పాత్ర గురించి వివరించడం జరిగింది . అదేవిధంగా ఈరోజు వాళ్ళ యొక్క ప్రత్యేక దినం కాబట్టి వాళ్ళకు కూడా సమాజంలో సమచిత స్థానము కల్పించాలని ఉద్దేశంతో ఈరోజు వాళ్ళని సన్మానించడం జరిగింది

ఈ సమావేశంలో సర్పంచ్ రాందాస్ గారు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ అన్నట్లు దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్నాడు కాబట్టి ఈరోజు దేశం అభివృద్ధి చెందాలంటే మొదటగా గ్రామాలు అభివృద్ధి చెందాలి ఈ గ్రామాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఆరోజు మాత్మ గాంధీ గ్రామ స్వరాజ్ స్థాపించడం జరిగింది . ఈ గ్రామ స్వరాజ్ స్థాపనలో భాగంగా




గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నినాదంతో ఈరోజు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మల్టీపర్పస్ వర్కర్ల పని మీదే ఆధారపడి ఉంటుందని విషయాన్ని ఈరోజు సర్పంచ్ గారు తెలియజేయడం జరిగింది

# మోమినాపూర్ గ్రామంలో ఎద్దులతో బిర్రు బండి లాగుడు పోటీలు





**మూడు బహుమతులకు రూ.25000 నగదును గ్రామ సర్పంచ్ గూళ్ళ శ్రీదేవి రవికుమార్ బహుమతిగా ఇచ్చారు**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామంలో ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎద్దులతో బిర్రు బండి లాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ గూళ్ళ శ్రీదేవి రవికుమార్ ప్రారంభించారు. ఈ బిర్రు బండి లాగుడు పోటీలలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 16 జతల ఎద్దులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 12,000,రెండవ బహుమతిగా రూ. 8,000,మూడవ బహుమతిగా రూ. 5,000 నగదు మూడు బహుమతులు గ్రామ సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



దామరగిద్ద మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఈదప్ప,గ్రామ పెద్దలు,యువకులు మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు.

## కొత్త కరెంట్ స్తంభాలను పెట్టించిన సర్పంచ్

**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామంలో 50 సంవత్సరాలు నుండి ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి మళ్లీ అదే స్థానంలో కొత్త స్తంభాలను పెట్టించిన గ్రామ సర్పంచ్ మదగం శిరీష నరసింహ యాదవ్. గతంలో సర్పంచులుగా గెలిచి కరెంటు స్తంభాలను పట్టించుకున్న నాధుడు లేడు అక్కడక్కడ కొన్ని స్తంభాలను తొలగించి వాటిలో కొత్త స్తంభాలు వేశారు. కానీ మొత్తానికి ఇలా గ్రామంలో అన్ని స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు వేయించిన నాథుడు లేడు, మళ్ళీ ఎప్పుడు సర్పంచ్ మదగం శిరీష నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కరెంటు పోల్ 50 స్తంభాలను కొత్తగా పెట్టించారు. అదేవిధంగా పెద్దగుట్ట పైన క్యాకేజీ నిర్మాణం పనులకు మెటీరియల్ పోవడానికి సర్వే రూట్ మ్యాప్. అనంతరం ఐలాండ్ కు వెళ్లే దారి రోడ్డు ప్రపోజల్ రెండు దిశలుగా సర్వే చేయించారు అందులో భాగంగా మొదటి రోడ్డు మ్యాపు రూటు గోకరమ్మ దర్గా ఎనక భాగము నుండి. వెళ్లే రూట్ మ్యాప్ సర్వే ప్రపోజల్ ఒకటి. సుంకులమ్మ గుడి పక్కన నుండి ట్రాన్స్ఫారం పక్కలో పడి చేదురు బావి మీదగా వెళ్లే సర్వే రూట్ మ్యాప్ ఒకటి ఇలా అధికారులు సర్వేలు చేసినట్లు సర్పంచ్ వివరించారు. గ్రామ ఊరు బయట నుండి హైలాండ్ వరకు 40 ఫీట్లు వెడల్పు రోడ్డు ఉండే విధముగా రూట్ మ్యాప్. అనంతరం గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధికి యువత ఉపాధికి రోడ్డు ఇరువైపులా కిరాణా షాపులు ఇతర వ్యాపార రంగాలకు లబ్ధి పొందే విధంగా గ్రామ అభివృద్ధి జరుగుతుంది అనే ఆలోచనతో ప్రపోజల్ పంపామని అని గ్రామ సర్పంచ్ మాట్లాడారు, పక్కలో ఉన్న సోమశిల గ్రామం అభివృద్ధి ఎలా ఉన్నదో. త్వరలోనే మల్లేశ్వరం అభివృద్ధి జరుగుతుంది రోడ్డుకు





ఇరువైపులా గ్రామ ప్రజలు కిరాణా షాపులు ఇంకా వేరే బిజినెస్ పెట్టుకున్న గ్రామ ప్రజలకు ఉపాధి కలుగుతుందని సర్పంచ్ వివరించారు. అదేవిధంగా హైలాండ్ కు రోడ్డు మ్యాపును అధికారులు సర్వేలు రెండు దిశలగా సర్వే చేయించారు. పెద్దగుట్ట పైన ఐలాండ్ క్యాటేజీల పనులకు పనిముట్లు చేరడానికి గ్రామ చివర నుండి 40 ఫీట్ల రోడ్డు ను హైలాండ్ వరకు తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వాలు నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మన గ్రామంలో హైలాండ్ క్యాటే జీలను డెవలప్ చేసి హైదరాబాదు నుండి టూరిస్టులు మన గ్రామానికి వచ్చి చుట్టుపక్కల అందాలను చూసి తిలకించే విధంగా అభివృద్ధి గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## 23 మరియు 24 వ వార్డులలో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రెడ్డి





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15( ప్రజా జ్యోతి)**

ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారి ఆదేశాల మేరకు "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా నారాయణపేట పట్టణంలో 23 మరియు 24 వ వార్డుల్లో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి గారు. ఈ సందర్భంగా వార్డుల్లో నీటి సమస్యలు, మురుగు కాల్వలు శుభ్రం చేయడం మరియు విద్యుత్ స్తంభాలు వంటి పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, పుర కమీషనర్, వార్డు కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం









**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 6వ.వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. వార్డుకి చెందిన సూది రెడ్డి అరుణ భర్త రాఘవరెడ్డి ఇంటి నిర్మాణానికి మరియు బరిగల లక్ష్మమ్మ భర్త శేషన్న ఇంటి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ. నిరుపేద లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వం పూర్తి ప్రణాళికంగా,పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రజలకు మంజూరు. ఇందిరమ్మ ఇల్లు రానివారు ఎవరు కూడా అధైర్య పడద్దని ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజా ప్రణాళిక భాగంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తూ ప్రజలను ఆదుకుంటుంది అని అదేవిధంగా స్థానిక రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో ప్రజాపాలన ప్రజా ప్రణాళిక ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ కొల్లాపూర్ మున్సిపాలిటీనీ అభివృద్ధి కృషి చేస్తున్నామని దానికి ప్రజలు తమ ఆదరణ సహకారం అందివాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ బరిగలరాముడు యాదవ్, వేణుగోపాల్ యాదవ్. మొల్ల చింతపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యక్ష అధికారి సత్యం, మెరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వాగు నుంచి ప్రతిరోజు రాత్రి జోరుగా ఇసుక అక్రమ రవాణా

## ఇసుక మాఫియాకు ముగింపు ఎప్పుడు



**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**

ఆదివారం ప్రస్తుతం జోరుగా ఇసుక అక్రమ రవాణా. శనివారం సెకండ్ సాటర్డే అయినా రాత్రిపూట భారీగా ఇసుక కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇతర ప్రాంతాలకు జోరుగా ఇసుక తరలింపు. ప్రతిరోజు భారీగా ఇసుక తరలిస్తున్న పట్టించుకునే నాధులు కరువయ్యారు. ఈరోజు ఆదివారం అయినా సెలవు దినం అయినప్పటికీ ప్రస్తుతం గ్రామంలో రామాపురం చౌటబెట్ల వాగు నుంచి భారీగా ఇసుక త్రవ్వకాలు చేస్తూ రవాణా చేస్తూ విక్రయాలు చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ప్రతిరోజు రాత్రి భారీగా ఇసుక తరలిస్తున్నారని అదేవిధంగా ఉదయం 3 గంటల నుంచి ఇసుక తరలింపు భారీగా తరలిపోతుందని దీనిపై నజర్పెట్టే అధికారులు లేకపోయారని ప్రజలు మండిపడుతున్నారు, నిన్న అనగా సెకండ్ సాటర్డే భారీగా రాత్రిపూట ఇసుక రామాపురం చౌటబెట్ల గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక జోరుగా తరలిస్తున్నారు, మండల కేంద్రాలకు పలు గ్రామాలకు ఇసుక అవసరం ఉన్నవారికి బ్లాక్లో అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు దీనిపై ఇంత దర్జాగా ప్రతిరోజు ఇసుక తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని వారి తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదివారం రోజు చౌటపెట్ల రామాపురం వాగుల నుండి జోరుగా ఇసుక ఆక్రమణ జరుగుతుందని దీనిపై ఈ సోషల్ మీడియాలో వైరల్ అయినాక లేక ఇతర పత్రికలో వైరల్ అయినాక కనీసం అధికారులు చలింపు వచ్చి ఆపివేస్తారా లేక సపోర్ట్ చేస్తారా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**చిన్నంబావి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ. 21 లక్షల వ్యయంతో 6వ వార్డులో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్‌తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతాపాగ జయమ్మ--లక్ష్మయ్య, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ వార్డు నెంబర్లు పురేందర్ నాయుడు పురేందర్ లక్ష్మి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బగ్గరి నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్,రావు హనుమంతరావు మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషన్నయ్య మాజీ ఎంపిటిసి చంద్రయ్య పి రాజ్ కుమార్ మద్దిలేటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గృహకార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**- గృహకార్మికులకు గుర్తింపు, భద్రత కల్పించాలి**

**- వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ జయభారతి**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

గృహ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని తెలంగాణ గృహకార్మికుల యూనియన్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ జయభారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కమలానగర్ కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, స్థానిక కౌన్సిలర్ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయభారతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 11 లక్షల గృహ కార్మికులు ఉన్నారని, వనపర్తి జిల్లాలోనే 2000 మందికి పైగా గృహ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. అయితే వారికి సరైన జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం గృహ కార్మికులు పోస్ట్ ఆఫీసుకు ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, డి. పద్మ, చంద్రమ్మ, ముబిన్, సత్యమ్మ, లక్ష్మి సరోజు తదితర గృహ కార్మికులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు



**వెల్దండ (ప్రజా జ్యోతి) మార్చ్ 15:**

వెల్దండ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆదివారం వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారని, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను , పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డ్ మెంబర్ గోసుల కొండయ్య, గుద్దటి కిష్టల్ ముదిగొండ కవిత రమేష్, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, సిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తమ చారి, రంగనాథం మల్లీశ్వరి, మారేపల్లి శ్రీను, మసిగుండ్ల వెంకటేష్ , గ్రామస్తులు కొయ్యల పుల్లయ్య, క్యాషరప్ వెంకటయ్య, బయ్యమల్లయ్య , మట్ట నిరంజన్ గౌడ్ మట్ట శేఖర్ గౌడ్, మట్ట భరత్ గౌడ్ ,ఈదులపల్లి శ్రీను , ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు




**కల్వకుర్తి,మార్చ్ 15 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా వివన్ నరేందర్ రెడ్డి ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పార్లమెంటులో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు నియోజకవర్గ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలికేపహాడ్ సర్పంచ్

గోపాల్ పేట, మార్చి 15 (ప్రజాజ్యోతి):

గోపాల్పేట మండలం పోలికేపహాడ్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బంగారయ్య, ఉపసర్పంచ్ జంపన్నతో పాటు వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోలికేపహాడ్ గ్రామంలో నిర్వహించిన చేరిక కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం, నిరుపేదలకు లబ్ధి చేకూర్చే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి నిదర్శనం

## – ఇఫ్తార్ విందులో పాల్గొన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**





రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో వారు కఠినమైన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఉపవాస దీక్షలో ఉన్న వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా 13 మసీదులను సందర్శించి మత పెద్దల ఆశీర్వాదాలు తీసుకుని పండ్ల పంపిణీ చేశారు. చివరిగా జామే మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో వారు కఠినమైన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని అన్నారు. సమాజంలోని సకల జనులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ఉగాది, రంజాన్ పండుగలు ఒకేసారి రావడం శుభసూచకమని, పండుగలు ప్రజల్లో ఐకమత్యం మరియు సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హిందూ--ముస్లిం సోదరులు రెండు పండుగలను శాంతియుతంగా ఐకమత్యంతో నిర్వహించుకొని మత సామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఫజల్, సయ్యద్ జహంగీర్, జాత్య నాయక్, ఎం.డి. గౌస్, అసద్, ముద్దుసార్, మంద రాము, వహీద్, ఎం.డి. గఫూర్, బాలు నాయుడు, ఇంతియాజ్, మన్నెం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విస్తృతంగా డ్రై డే కార్యక్రమాలు



## – ఎంపీడబ్ల్యూలకు ఆరోగ్య శిబిరాలు
## – 1300 మందికి పైగా పారిశుధ్య సిబ్బందికి సన్మానం



**మహబూబ్‌నగర్, మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం 10వ రోజు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో పలు పారిశుధ్య, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఉ గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు చేపట్టారు.

జిల్లాలోని గ్రామపంచాయతీలలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి చెరువులు, కుంటలను గుర్తించి శుభ్రపరిచే చర్యలు చేపట్టారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపర్చేందుకు ఫాగింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పారిశుధ్య కార్యకర్తలైన మల్టీ పర్పస్ వర్కర్లకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారి సేవలను గుర్తిస్తూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో మొత్తం 16 మండలాల్లో 423 గ్రామపంచాయతీలలో 1,395 మంది ఎంపీడబ్ల్యూలు పనిచేస్తున్నారు. వీరికి సంబంధించి 272 ఆరోగ్య శిబిరాలు నిర్వహించగా అవి 304 గ్రామపంచాయతీలను కవర్ చేశాయి. ఈ శిబిరాలకు 940 మంది ఎంపీడబ్ల్యూలు హాజరయ్యారు. అలాగే జిల్లాలో 402 సన్మాన కార్యక్రమాలు నిర్వహించి 388 గ్రామపంచాయతీలలో 1,304 మంది ఎంపీడబ్ల్యూలను సత్కరించారు. వారికి 1,288 యూనిఫామ్‌లు మరియు పారిశుధ్య కిట్లు పంపిణీ చేశారు. మండలాల వారీగా కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అడ్డాకల్ మండలంలోని 17 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 70 మంది ఎంపీడబ్ల్యూలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి సన్మానించారు. బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీలలో 90 మంది ఎంపీడబ్ల్యూలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి యూనిఫామ్‌లు, పారిశుధ్య కిట్లు అందజేశారు. భూత్పూర్, సీసీకుంట మండలాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించకపోయినా అన్ని గ్రామపంచాయతీలలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు.

దేవరకద్ర మండలంలోని గ్రామపంచాయతీలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఎంపీడబ్ల్యూలకు యూనిఫామ్‌లు, పారిశుధ్య కిట్లు పంపిణీ చేశారు.

గండీడ్ మండలంలో ఎనిమిది ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 88 మంది ఎంపీడబ్ల్యూలు పాల్గొన్నారు. హన్వాడ మండలంలో 32 ఆరోగ్య శిబిరాలు నిర్వహించగా 67 మంది ఎంపీడబ్ల్యూలు హాజరయ్యారు. జడ్చర్ల మండలంలోని 45 గ్రామపంచాయతీలలో 31 ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 132 మంది ఎంపీడబ్ల్యూలను సత్కరించారు.

కొయిల్‌కొండ మండలంలో కొన్ని గ్రామపంచాయతీలలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. కౌకుంట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఎంపీడబ్ల్యూలను సత్కరించారు. మహబూబ్‌నగర్ మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 90 మంది ఎంపీడబ్ల్యూలకు యూనిఫామ్‌లు, పారిశుధ్య కిట్లు పంపిణీ చేశారు.

మిడ్జిల్, మొహమ్మదాబాద్ మండలాల్లో కూడా అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు. మూసాపేట్ మండలంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించకపోయినా అన్ని గ్రామాల్లో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. నవాబ్‌పేట్ మండలంలో 117 మంది ఎంపీడబ్ల్యూలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 103 యూనిఫామ్‌లు, పారిశుధ్య కిట్లు పంపిణీ చేశారు.

రాజాపూర్ మండలంలో ఐదు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 64 మంది ఎంపీడబ్ల్యూలు పాల్గొన్నారు. అనంతరం అన్ని గ్రామపంచాయతీలలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు.




# ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతికగా నిలుస్తాయి

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## పోచమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**కల్వకుర్తి, మార్చ్ 15 (ప్రజా జ్యోతి):**

ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాన్నికి అధికంగా నిలుస్తాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని మాడుగుల మండల కేంద్రంలో అమ్మవారి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణం పనులు విజయవంతంగా పూర్తి కావాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం ద్వారా గ్రామాల్లో ఐక్యతను పెంపొందించి కేంద్రాలుగా నిలుస్తాయని గ్రామాల అభివృద్ధికి కూడా దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చిక్కుడు రాములు, జంగయ్య, చెన్నయ్య,మధు, లచ్చయ్య, యాదయ్య, గణేష్, లతోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సూదిని జైపాల్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మద్దూర్ లో ఘనంగా మాన్యవర్ కాన్షీరామ్ 92వ జయంతి

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి15:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బహుజన నాయకుడు, సామాజిక విప్లవకారుడు మాన్యవర్ కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, రైతులు,శ్రామికులు మరియు రాజకీయ నాయకులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్దూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి నాగిరెడ్డిపల్లి వెంకట్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే,ఛత్రపతి షాహూ మహారాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్ తాత్వికతను అనుసరించి అణగారిన వర్గాలకు "రాజ్యాధికారమే మాస్టర్ కీ" అని మాన్యవర్ కాన్షీరామ్ గారు చెప్పారని గుర్తు చేశారు. గౌరగళ్ళ కృష్ణ మౌర్య మాట్లాడుతూ కాన్షీరామ్ కోట్లాది బహుజనులలో ఆత్మగౌరవాన్ని పెంపొందించిన మహానీయుడని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరగళ్ళ కృష్ణ మౌర్య, మరికంటి వెంకట్,ప్రభాకర్,నర్సిములు కృష్ణ,మాణిక్ష,వెంకట్,ప్రభాకర్,పరశురాం,అంజి తదితరులు పాల్గొన్నారు.



# జన గణన-2027 దేశాభివృద్ధికి కీలకం

## - జిల్లా అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**మహబూబ్‌నగర్, మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలు మరియు దేశ అభివృద్ధికి జన గణన--2027 కీలకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తెలిపారు. జన గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం అధికారులకు అవగాహన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జన గణన--2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జన గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సూచించిన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రక్రియ మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని చెప్పారు.రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని తెలిపారు. ఈసారి జన గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నారని చెప్పారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు, అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం, గృహ పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి అంశాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలపై వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని తెలిపారు.
ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలనే అంశాలపై కూడా అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.
జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఛార్జీ అధికారులుగా తహసీల్దార్లు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, కార్పొరేషన్ ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్లు వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయులు, క్లర్కులు తదితర ప్రభుత్వ సిబ్బంది పనిచేస్తారని చెప్పారు. జిల్లా మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ప్లానింగ్ శాఖ ఏ.డి రాజు, గణాంక అధికారి షేక్ సుల్తాన్ అలీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జన గణన, హౌస్ లిస్టింగ్, ఎన్యుమరేషన్ విధానాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ, ఇంచార్జి డీపీఓ వెంకటరెడ్డి, సీపీఓ రవీందర్, డీఈఓ ప్రవీణ్ కుమార్, ఆర్డీఓ నవీన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత: శివసేన రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలోని రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, పల్లెలు అభివృద్ధి బాటలో నడిచినప్పుడే రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజలను ఉద్దేశించి తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో ప్రతి నీటి చుక్కను సక్రమంగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్తపడాలని సూచించారు. శ్రమదానం చేసి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృందం వారు లోగోతో కూడిన టీ-షర్ట్ అందించాలని కోరగా, వెంటనే స్పందించిన శివసేన రెడ్డి 70 టీ-షర్ట్ అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, లబ్ధిదారులైన ఎద్దుల బాలకృష్ణ, శిరీషలకు పట్టు వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం గృహాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎవ్వరూ ఇల్లు లేని నిరుపేదగా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్కమ్మ, మాజీ సర్పంచ్ కొండన్న, నాయకులు శేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉండాల రాములు, రొయ్యల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీడిత తాడిత ప్రజల పక్షాన పోరాటం నిర్వహించిన అమరుడు కామ్రేడ్ మండ్ల సంగ్యం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్.

**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొలితరం నాయకుడు అమరుడు కామ్రేడ్ ముండ్ల సంగ్యం గారి మరియు వారి సతీమణి మండ్ల సుశీలమ్మ గార్ల స్తూపం విగ్రహాల ఆవిష్కరణ నేడు కొల్లాపూర్ మండలంలోని వారి స్వగ్రామం సింగోటంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్తూపం మరియు విగ్రహాలను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ స్తూపం విగ్రహాల ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని నోరులేని పీడిత తాడిత ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం ఉద్యమాలను నిర్వహించి ప్రజల వైపు నిలబడడమే సంగ్యం గారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన కొనియాడారు ఈ పుణ్య ఆదర్శ దంపతుల తో గత 30 సంవత్సరాలుగా తనకు అనుబంధం ఉందని వారు గుర్తు చేశారు ఈ కొల్లాపూర్ ప్రాంతంలో భూస్వాములకు దొరలకు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాలలో సిపిఐ అగ్ర నాయకులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు ఉద్దండులు కటికనేని గోపాలరావు గారు ఆర్టీ సీనియర్ రాష్ట్ర జిల్లా నాయకులు డి కృష్ణన్న గారు ఇలా అనేకమంది నాయకులతో కలిసి పనిచేసిన గొప్ప అనుభవం కలిగిన వ్యక్తి నీ నేడు పార్టీ కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మనుషులు పుట్టడం గిట్టడం సహజమే కాబట్టి వారు మనలో లేరని బాధ కన్నా వారు రగిలించిన చైతన్యం వారు చూపిన విప్లవ మార్గం పోరాట ప్రతిమ ఎత్తిన ఎర్రజెండా ఇవే మాకు తోడుగా సింగోటం గ్రామం కొల్లాపూర్ మండలం అంతా కూడా ప్రజా ఉద్యమాలను బలంగా నిర్వహించడమే వారికి మనమిచ్చే అసలు సిసలైన నివాళులు అని ఫయాజ్ గుర్తు చేశారు వారి కుమారులైన ఎం వెంకటస్వామి చిన్న కుమారుడైన ఎం కృష్ణయ్య అలియాస్ లాలి సింగోటం మాజీ సర్పంచ్ ఇలా వారి కుటుంబంలో అనేకమంది సంవత్సరాల తరబడి సిపిఐ లోనే కొనసాగుతున్నారని వారు గుర్తు చేశారు పూటకొక పార్టీ మారుతున్నటువంటి రాజకీయ నాయకులను ఈనాటి సమాజం ఇట్లాంటి తొలితరం నాయకులు ఒక్కొక్కరుగా నేలకొరవడం పార్టీకి సమాజానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సింగోటం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉన్నంతవరకు కామ్రేడ్ మండ్ల సంగ్యం గారి మరియు వారి సతీమణి సుశీలమ్మ గార్ల పేరు వారి జ్ఞాపకంగా ఏర్పాటుచేసిన స్తూపం విగ్రహాలు ఈ తరం యువతీ యువకులతో పాటు రాబోవు ప్రతి తరంలోని వ్యక్తులందరికీ ప్రభావితం చేస్తుందని వారి పేరు చిరస్మానిగా మిగిలిపోతుందని వారు తెలియజేశారు సింగోటం గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్నప్పుడు నుండి ఒకటే గ్రామంలో పుట్టి పెరిగామని వారి పెద్ద కుమారుడు ఎం వెంకట స్వామి మేము ఒక తల్లి పిల్లల్లా కలిసిమెలిసి ఉండే వాళ్ళమని గతంలో నేను కూడా రాజకీయాలు నేర్చుకున్నదే కమ్యూనిస్టు పార్టీలో నేనని ఆయన గుర్తు చేసుకున్నారు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎంతో నిస్వార్థంగా జీవించిన ఈ దంపతులందరికి జోహార్లు అర్పిస్తున్నానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరమ్మ కేతపల్లి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ జిల్లా నాయకురాలు కళావతమ్మ సిపిఐ సీనియర్ నాయకులు ఉషన్న సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ సి శ్రీనివాసులు సి రాఘవేంద్ర సిల్వం శీను చందు నరసింహ సింగోటం ఉపసర్పంచ్ సాయి కుమార్ గౌడ్ భూపేష్ ప్రజా కళాకారుడు గుడిసె శివలింగం ఎం కృష్ణయ్య కేశవులు డి పవన్ కుమార్ మధు వీరితోపాటు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు సింగోటం గ్రామ ప్రజలు ముండ్ల సగ్యం గారి కుటుంబ సభ్యులు ప్రజా కళాకారులు తదితరులు పాల్గొన్నారు




# గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర కీలకం

## సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

**కల్వకుర్తి, మార్చ్ 8 (ప్రజా జ్యోతి):**
గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమని గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి పీపీ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, యాదయ్య, పర్వత రెడ్డి, సికిందర్, మేకల బాలరాజు, యువ నాయకులు మాయని రాజశేఖర్, డొక్క మల్లేష్, జంగయ్య గౌడ్, బాలరాజ్, జంగమయ్య, పాల్గొన్నారు.



# బహుజన యుద్ధ వీరుడు మాన్యవర్ కాన్షీరాం

**బహుజన ఉద్యమంలో నాయకులు-అమ్ముడు పోవద్దుబలిలసిపోవద్దు ఆగిపోవద్దు**

**కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అద్దె కొంపలు**

**బిఎస్పి అంటే ఆత్మగౌరవంతో అధికారం**

**సమాన వాట నినాదం**

**బీఎస్పీ కొల్లాపూర్ ఇన్చార్జి మునిస్వామి**




**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**

బహుజన్ సమాజ్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి హాజరై మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని మహత్తర లక్ష్యంతో తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత మాన్యవర్ కాన్శిరం గారి ఆలోచనలు ఈ దేశంలోని బహుజన సమాజానికి శాశ్వత ప్రేరణ అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, లను కుట్రపూరితంగా అణచివేస్తున్న అదే పార్టీలను త్రిప్పుకొట్టుటకు బహుజనులు అంత ఏకం కావాలన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పార్టీలు అద్దె కొంపలని ఆ పార్టీలలో బందిఖానాలో ఉండే కీలుబొమ్మ పదవులు తప్ప అధికారం రాదన్నారు

తరతరాలుగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా బహుజనులను అణచివేస్తూ కుట్రపూరితంగా మోసం చేస్తున్నారని ఈ కుట్రలను తిప్పికొట్టుటకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదలు,ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలన్నారు మన్యవర్ కాన్షిరాం గారు ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయ అధికార దండాన్ని రుచి చూపించి మన ఓట్లు వేసుకోవడం ద్వారా అది సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు,అగ్రకుల మనువాద కాంగ్రెస్. బిజెపి , బిఆర్ఎస్, పార్టీలకు ఓట్లు వేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అధికారంలోకి రాలేరన్నారు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం ఉద్యమంలో కార్యకర్తలు అమ్ముడుపోకుండా, అలసిపోకుండా, ఆగిపోకుండా, ఉద్యమించాలన్న కాన్సిరాం గారి నినాదాన్ని గుర్తు చేశారు.సమస్త సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం మన ఓట్లు మనం వేసుకోవడం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు ఆధిపత్యకుల అధికారంలో ఉన్నన్ని రోజులు బహుజన కులాల పైన మానసిక భౌతిక దాడులు జరుగుతూనే ఉంటాయనిబహుజన కులాల్లోని విద్యావంతులు పూలే అంబేడ్కర్ సిద్ధాంతాలను గౌరవించడంతోపాటు పాటించగలిగితే మార్పు సాధ్యమై అధికారం వస్తుందన్నారు,కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ నాయకులు, విష్ణు, ప్రశాంత్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు, రామకృష్ణ, పారిజత శంకర్, రమేష్ ,పెంట్లవెల్లి మండల నాయకులు, లక్ష్మణ్, నాగశేషి, ఆంజనేయులు, సీనియర్ నాయకులు, విధాత, ప్రకాష్, బాలు, బన్నీ, నాని, శివ ,చరణ్, కృష్ణయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిపై దాడి ఆరోపణలు... ఇంటికే వెళ్లి కేసు నమోదు చేసిన పోలీసులు



**మహబూబ్‌నగర్, మార్చి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ పట్టణంలోని హబీబ్‌నగర్ ప్రాంతంలో వృద్ధుడిపై జరిగిన దాడి ఘటనపై వన్‌టౌన్ పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హబీబ్‌నగర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ వహీద్ (72), రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమంది వ్యక్తులు ముందుగా ప్రణాళిక ప్రకారం అతని ఇంటి వద్దకు చేరుకుని అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పాత వివాదాలను మనసులో పెట్టుకుని బాధితుడిని దూషిస్తూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం యూసుఫ్, షంషుద్దీన్, ఆసిఫ్ (యూసుఫ్ సోదరుడు), షాద్‌జిల్, షేక్ ఉమర్, అలాగే యూసుఫ్ భార్య, ఆసిఫ్ భార్య, యూసుఫ్ సోదరి, యూసుఫ్ మామ మొయినుద్దీన్ కలిసి బాధితుడి ఇంటి వద్దకు చేరుకుని బెదిరింపు పరిస్థితిని సృష్టించినట్లు తెలిపారు. కొందరు వ్యక్తులు చేతుల్లో కర్రలు మరియు ఇతర పరికరాలు పట్టుకుని ఉండగా, వారు బాధితుడి ప్రాణం మరియు ఆస్తికి భయం కలిగించే విధంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు సీసీటీవీ కెమెరాల్లో కనిపించకుండా కొంత దూరంలో నిలబడి ఉన్నప్పటికీ మొత్తం ఘటనలో వారు కూడా భాగస్వాములుగా ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి, బాధితుడి ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 66/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చౌదర్ పల్లి గ్రామనిరుద్యోగ యువతతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖాముఖి



**వెల్దండ (ప్రజా జ్యోతి) మార్చ్ 15:**

వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామంలోని నిరుద్యోగ యువతతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, ప్రస్తుత కాలంలో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణా కార్యక్రమాల ప్రాముఖ్యత గురించి వివరించారు.కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే మంచి ఉద్యోగాన్ని సాధించి కుటుంబ భవిష్యత్తును ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చుని యువతకు ప్రేరణ ఇచ్చారు.యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా, ప్రైవేట్ రంగంలో ఉన్న అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

గ్రామంలోని నిరుద్యోగ యువతకు మార్గదర్శకత్వం అందిస్తూ వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి, వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మన నారాయణపేట పట్టణంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు తొలి అడుగు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15( ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణపేట పట్టణంలోని స్థానిక పళ్ళ లోని శ్రీ పోల్కమ్మ దేవాలయం వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ధర్మ రక్షకుడు అయిన శివాజీ మహారాజ్ విగ్రహం మన నారాయణపేటలో కొలువుదీరడం మనందరికీ గర్వకారణం అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని యువజన సంఘ నాయకులు యు మహేష్, శ్రీపద్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ నడయాడిన నేలలో శివాజీ విగ్రహంకై ప్రతి ఒక్కరు కూడా కంకణ బద్దులు అవుదాం అలాగే నేటి తరానికి శివాజీ చరిత్ర యువతకు చాలా అవసరం తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో శివాజీ మహారాజ్ యొక్క విగ్రహ నిర్మాణంలో భాగంగా నారాయణపేట లో ఉన్నటువంటి ప్రతి వార్డులో కూడా ఒక కమిటీ వేస్తున్నాము అని తెలియజేశారు.

విరాళాలు ఇచ్చిన వారు

1. జి కురుమన్న గారు 1లక్ష
2. జి శేషు యాదవ్ గారు 1లక్ష
3. శ్రీపాద కులకర్ణి గారు 1లక్ష
4. సంకలపురం మల్లేష్ గారు 51 వేయి
5. భీష్మ ఫౌండేషన్ సభ్యులు 2లక్ష చెక్

విరాళాలు అందజేయడం అంటూ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి గారు, రఘురామయ్య గౌడ్, కన్నా శివ, పల్లా రఘు, పావడి మహదేవ్, హోటల్ నవీన్, మణిశంకర్, జుట్టు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ పట్టు రైతు కు జిల్లా అవార్డు



కల్వకుర్తి, మార్చ్ 15 (ప్రజా జ్యోతి)

ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామ పంచాయతీలోనీ ఆమ్మ పల్లి తాండ కు చెందిన రైతు దేవీలాల్ నాయక్ పట్టు సాగు చేస్తూ లాభాలు ఆర్జించి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. కేంద్ర పట్టు పరిశోధన సంస్థ అధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లోని బోదాన్ పోచంపల్లిలో జరిగిన పట్టు కృషి మేళాలో నాగర్కర్నూల్ జిల్లా నుంచి ఉత్తమ పట్టు రైతు దేవీలాల్ కు జిల్లా అవార్డును అందజేసి స త్కరించారు. రైతు దేవీలాల్ మాట్లాడుతూ వ్యవసాయంలో సరైన లాభాలు లేకపోవడంతో నాలుగేళ్ల క్రితం పట్టు సాగుచేశానన్నారు. సిరికల్చర్ ఫామ్ ను ఏర్పాటు చేసుకొని గత మూడు సంవత్సరాల నుంచి మంచి ఆదాయాన్ని పొందుతున్నట్లు రైతు దేవిలాల్ తెలియజేశారు. దేవీలాల్ నాయక్ ఉత్తమ అవార్డు రావడం పట్ల తండా రైతులే గాక జకినాలపల్లి గ్రామ రైతులు పలువురు అభినందించారు.

## ఉప సర్పంచుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**కల్వకుర్తి, మార్చ్ 15 (ప్రజా జ్యోతి):**

ఊరుకొండ మండల ఉపసర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా పోలేరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కలిసి నియామక పత్రం తీసుకున్నారు. అనంతరం ఆయన రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలేరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు నాకు ఈ అవకాశానికి మద్దతు తెలిపిన ప్రతి గ్రామ ఉపసర్పంచ్ ల కీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డికి ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

